మన రాష్ట్రం మన పత్రిక

# నమస్తే తెలంగాణ

NAMASTE TELANGANA

సోమవారం MONDAY 11.3.2024 | హైదరాబాద్ HYDERABAD | పేజీలు: 12+4 Pages: 12+4 | సంపుటి (Volume): 13 ‖ సంచిక (Issue): 276 ‖ వెల (Price) రూ.6.50 | ఫాల్గుణ మాసం ప్రారంభం

PUBLISHED FROM HYDERABAD • KARIMNAGAR • WARANGAL • KHAMMAM • NALGONDA • MAHABUBNAGAR • NIZAMABAD

www.ntnews.com /ntdailyonline


సోమవారం, సూర్యోదయం: 6-27, సూర్యాస్తమయం: 6-25. శ్రీ శోభకృత్ నామ సంవత్సరం ఉత్తరాయణం శిశిర రుతువు ఫాల్గుణ మాసం శుక్ల పక్షం తిథి: పాడ్యమి ఉదయం 10-45 వరకు, తదుపరి విదియ. నక్షత్రం: ఉత్తరాభాద్ర రాత్రి 11-03 వరకు. వర్జ్యం: ఉదయం 10-23 నుంచి ఉదయం 11-47 వరకు. రాహుకాలం: ఉదయం 7-57 నుంచి ఉదయం 9-27 వరకు. దుర్ముహూర్తం: పగలు 12-49 నుంచి పగలు 1-37 వరకు, పునర్ దుర్ముహూర్తం: పగలు 3-13 నుంచి సాయంత్రం 4-00 వరకు. అమృతకాలం: సాయంత్రం 6-49 నుంచి రాత్రి 8-13 వరకు.


- భర్త మోదీ జపం చేస్తే భోజనం పెట్టొద్దు: కేజ్రీ
- 35 వేలు ధర పలికిన శివరాత్రి నిమ్మకాయ
- అరుణ్‌గోయల్ రాజీనామాకు ఒత్తిళ్లే కారణమా?
- ఈ-మొబిలిటీ పాలసీలో తెలంగాణ టాప్
- నీట్‌కు 25 లక్షలకుపైగా దరఖాస్తులు

..లోపలి పేజీల్లో

పోటీ పరీక్షలు, అకడమిక్‌కు సంబంధించిన మెటీరియల్ నేటి 'నిపుణ' ఈ పేపర్‌లో..


• పాటగూడ పానీ పాట్లు



## బావి కోసం భగీరథ యత్నం

దూప తీర్చుకునేందుకు పాటగూడ వాసుల భగీరథ ప్రయత్నమిది. ఆసిఫాబాద్ జిల్లా కెరమెరి మండల కేంద్రానికి 20 కిలోమీటర్ల దూరంలో ఉంది గ్రామం. కేసీఆర్ ప్రభుత్వం మిషన్ భగీరథ ద్వారా ఇంటింటికీ నీళ్లిచ్చి పాటగూడ దప్పిక తీర్చింది. ప్రభుత్వం మారింది. ఇప్పుడు భగీరథ నిర్వహణ సరిగ్గా లేక నీటి సరఫరా బంద్ అయ్యింది. దీంతో తాగునీటి కోసం తండ్లాడుతున్న పాటగూడ వాసులు ఊరుమ్మడిగా బావి తవ్వకానికి సిద్ధమయ్యారు.

• పశువులకు గ్రాసంగా పంట



పెద్దపల్లి జిల్లా మంథని మండలం పుట్టపాకలో సాగునీరందక ఎండిన కొమ్ము సారయ్య పొలాన్ని మేకలు మేస్తున్న దృశ్యం

## మూడు నెలల్లో మునుపటి కష్టాలు

కాంగ్రెస్ పాలనలో కరువుఛాయలు.. గాడి తప్పిన ఎవుసం

నేటికీ మూడెకరాలు కూడా దాటని పంట పెట్టుబడి సాయం

నీళ్ల కొరత, కరెంటు కోతలపై రోడ్డెక్కుతున్న రైతాంగం › 5

• ప్రాణం తీసిన పారకం



భూమయ్య



గణేశ్

బోరుపైపులు దించుతుండగా

## కాటేసిన కరెంట్

ఒకరు మృతి, ముగ్గురికి తీవ్ర గాయాలు

సిరిసిల్ల జిల్లా బావుసాయిపేటలో విషాదం

### రాత్రి కరెంట్‌కు మరో రైతు బలి

పొలానికి నీరు పెట్టేందుకు వెళ్లి.. విద్యుదాఘాతంతో రైతు గణేశ్ మృతి › 5

మెదక్ జిల్లా కొండాపూర్‌లో దుర్ఘటన

# అక్రమాల పుట్ట.. ట్రిబ్!

## నియామకాల్లో అవకతవకలు.. తవ్వినకొద్దీ వెలుగులోకి

పీడీ పోస్టులతోపాటు లైబ్రేరియన్ పోస్టుల్లోనూ అనర్హులకు చోటు

జూనియర్ లెక్చరర్ (బోటనీ)లోనూ నోటిఫికేషన్‌కు విరుద్ధంగా..

ఒక్కో క్యాటగిరీపై ఆరోపణల వెల్లువ.. ఆందోళనలో అభ్యర్థులు

అన్యాయంపై వరుసగా కోర్టు మెట్లు ఎక్కుతున్న నిరుద్యోగులు

ఎన్నికల్లో లబ్ధికోసం హడావుడిగా నియామక పత్రాల పంపిణీ

అక్రమలు బయటపడుతున్నా నోరువిప్పని కాంగ్రెస్ సర్కార్

తెలంగాణ రెసిడెన్షియల్ ఎడ్యుకేషన్ ఇన్‌స్టిట్యూట్ రిక్రూట్‌మెంట్ బోర్డు.. ట్రిమ్ చేస్తే 'ట్రిబ్'! ఇటీవల చేపట్టిన నియామకాల్లో అక్రమాల పుట్ట పగిలింది. రోజుకో క్యాటగిరీలో అవకతవకలు బయటపడుతున్నాయి

ఫిజికల్ డైరెక్టర్ పోస్టులను ట్రిబ్ అనర్హులకు కట్టబెట్టిందంటూ వివాదం మొదలవగా.. తాజాగా లైబ్రేరియన్, జేఎల్-బోటనీ పోస్టుల్లోనూ నోటిఫికేషన్‌కు విరుద్ధంగా వ్యవహరించారన్న విమర్శలు మొదలయ్యాయి. దక్కాల్సిన పోస్టుల్లో తమకు అన్యాయం జరిగిందంటూ ఉద్యోగార్థులు ఆందోళనకు గురవుతున్నారు. లోపభూయిష్టంగా ఉన్న ఎంపిక ప్రక్రియపై, నోటిఫికేషన్‌కు విరుద్ధంగా చేపట్టిన నియామకాలపై నిరుద్యోగులు ఒక్కొక్కరుగా న్యాయస్థానం మెట్లెక్కుతున్నారు.

హైదరాబాద్, మార్చి 10 (నమస్తే తెలంగాణ): తెలంగాణ రెసిడెన్షియల్ ఎడ్యుకేషన్ ఇన్‌స్టిట్యూట్ రిక్రూట్‌మెంట్ బోర్డు (ట్రిబ్) ఇటీవల చేపట్టిన నియామకాల్లో జరిగిన అవకతవకలు తవ్వినకొద్దీ బయటపడుతున్నాయి. పోస్టుల వారీగా బాధితులు వరుసగా కోర్టుమెట్లు ఎక్కుతున్నారు. రానున్న ఎన్నికల్లో లబ్ధికోసం హడావుడిగా నియామకపత్రాలు అందించిన సర్కారు అక్రమాలు బయటపడుతున్నా నోరుమెదపడం లేదు. ఫిజికల్ డైరెక్టర్ పోస్టుల్లో అనర్హులు ఉన్నట్టు ఇప్పటికే గుర్తించగా, తాజాగా లైబ్రేరియన్ పోస్టులను కూడా అనర్హులకు కట్టబెట్టారని తెలుస్తున్నది. జేఎల్ పోస్టులను సైతం నోటిఫికేషన్‌కు విరుద్ధంగా భర్తీచేశారని అభ్యర్థులు ఆరోపిస్తున్నారు. 160 బోటనీ జూనియర్ లెక్చరర్ పోస్టులకు నోటిఫికేషన్ జారీచేసిన ట్రిబ్ బోటనీతో పాటు బయోటెక్నాలజీ, మైక్రోబయాలజీ, మెరైన్ బయాలజీ, బయోసైన్స్, మాడ్రన్ బయాలజీ, ప్లాంట్ సైన్స్‌లో ఎమ్మెస్సీ › 3వ పేజీలో



ఇందిరా పార్కు వద్ద ధర్నా చేసేందుకు ర్యాలీగా వెళ్తున్న నిరుద్యోగులు

## నిరుద్యోగుల నిరసన జ్వాల

జీవో 46ను వెంటనే రద్దు చేయాలని ఆందోళన బాట › 3

గ్రూప్ పోస్టులు పెంచాలంటూ ఇందిరాపార్కు వద్ద ధర్నాకు యత్నం

అడ్డుకున్న పోలీసులు.. అశోక్ సహా పలువురి అరెస్టు, విడుదల



### ఉద్యమం నుంచి వచ్చిన..

రాహుల్‌గాంధీ ఎవరి పేరు చెప్పుకొని రాజకీయాల్లోకి వచ్చిండు? శ్రీధర్‌బాబు, రాజనర్సింహ, కోమటిరెడ్డి, భట్టి.. వీళ్లంతా ఎట్ల వచ్చిండ్రు? చుట్టూ వీళ్లను పెట్టుకొని రేవంత్ మాట్లాడటం గొంగట్లో వెంట్రుకలు ఏరినట్టు ఉన్నది. బరాబర్ నేను ఉద్యమం నుంచి రాజకీయాల్లోకి వచ్చిన. నీ లెక్క ఆంధ్రోళ్ల బూట్లు నాకి, దొంగ సంచులు మోసి రాలె. ఐదుసార్లు గెలిచిన. రాంగ్ రూట్లో రాలె. చవట పనులు చేసి, ఒక పార్టీ నుంచి ఇంకో పార్టీలకు మారి రాలె. యస్.. మా అయ్య కేసీఆర్. తెలంగాణ బాపు కేసీఆర్.

- కేటీఆర్, బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్

# బోనస్ ఇచ్చే దమ్ముందా?

## కోడ్ రాకముందే జీవో ఇచ్చి మాట నిలబెట్టుకోవాలి

ఎండుతున్న పంటలకు ఎకరానికి 10 వేలు ఇవ్వాలి

రెండు లక్షల రుణమాఫీని తక్షణం అమలుచేయాలి

పొంకనాల పోతిరెడ్డిని జనం తిట్టుకుంటున్నరు

బుడ్డరఖాన్‌లా ఒర్రకు.. సీఎంలా బిహేవ్ చెయ్!

పేగులు మెడలోనా!.. బోటీ కొట్టేటోడివా నువ్వు?

సీఎంపై బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ధ్వజం

100 రోజులైనంక ప్రజలే కాంగ్రెస్‌ను బొందపెడ్తరు

హామీలపై 15 తర్వాత రేవంత్ భరతం పడతం

తెలంగాణలో సగం కాంగ్రెస్, సగం బీజేపీ సర్కార్

పార్లమెంట్ ఎన్నికల్లో జైత్రయాత్ర ప్రారంభిద్దాం

కామారెడ్డి, సిరిసిల్లలో కార్యకర్తలతో కేటీఆర్

నిజామాబాద్, రాజన్న సిరిసిల్ల, మార్చి 10 (నమస్తే తెలంగాణ ప్రతినిధి): రైతులపై ప్రేమ ఉంటే.. బోనస్ మాట బోగస్ కాకపోతే.. ఎలక్షన్ కోడ్ రాకముందే రూ.500 అమలుకు జీవో జారీ చేయాలని సీఎం రేవంత్‌రెడ్డిని బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, ఎమ్మెల్యే కేటీఆర్ డిమాండ్ చేశారు. ఆదివారం కామారెడ్డి, రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేటలో జరిగిన బీఆర్‌ఎస్ పార్టీ కార్యకర్తల విస్తృతస్థాయి సమావేశాల్లో పాల్గొని పార్లమెంటు ఎన్నికలపై కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ ప్రభుత్వం, సీఎం రేవంత్‌రెడ్డిపై నిప్పులు చెరిగారు. 'ఆడబిడ్డలకు రేవంత్‌రెడ్డి › 2వ పేజీలో



## పీఆర్సీ, పెండింగ్ డీఏపై ఇప్పుడే చెప్పలేం

మంత్రివర్గ సమావేశం తర్వాతే నిర్ణయం

పాఠశాలలు, కాలేజీలకు ఉచిత కరెంటు

ఒకటో తేదీనే ఉద్యోగులకు జీతాలిస్తున్నం

కోదండరాంను శాసన మండలికి పంపుతం

ఇకపై గుర్తింపు సంఘాలతోనే సమావేశాలు

ఉద్యోగ ఆత్మీయ సమ్మేళనంలో సీఎం రేవంత్

హైదరాబాద్, మార్చి 10 (నమస్తే తెలంగాణ): పీఆర్సీ, పెండింగ్ డీఏలపై ఉద్యోగులు పెట్టుకున్న ఆశలపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నీళ్లు చల్లారు. ఈ విషయంలో తాను ఇప్పుడు ఎలాంటి ప్రకటన చేయలేనని, క్యాబినెట్ భేటీ తర్వాత ప్రకటన చేస్తామని సీఎం చెప్పినట్టు ఉద్యోగ సంఘాల నేతలు తెలిపారు. ఆదివారం జూబ్లీహిల్స్‌లోని మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల అభివృద్ధి కేంద్రం (ఎంసీఆర్‌హెచ్‌ఆర్‌డీ)లో ప్రభుత్వ ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక సంఘాలతో ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. రేవంత్‌రెడ్డి, మంత్రి శ్రీధర్‌బాబు, సీఎం సలహాదారు వేం నరేందర్‌రెడ్డి, ఎమ్మెల్సీ కూర రఘోత్తంరెడ్డి, ప్రొఫెసర్ కోదండరాం తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ముఖ్యమంత్రి ఈ వ్యాఖ్యలు చేసినట్టు ఉద్యోగ సంఘాల నేతలు తెలిపారు. రేవంత్ వ్యాఖ్యలు తమను తీవ్ర నిరాశకు గురిచేశాయని › 3వ పేజీలో

### ముందస్తు దరఖాస్తుతో కోరుకున్న సెంటర్

పరీక్షల కారణంగా ఎప్‌సెట్‌కు మందకొడిగా దరఖాస్తులు

ఇంతవరకు వచ్చినవి 73 వేలే › 8

### తూతూమంత్రంగా ధరణి 'స్పెషల్ డ్రైవ్'

9వ తేదీకే గడువు పూర్తి

45 శాతం పెండింగ్ దరఖాస్తులకే పరిష్కారం › 2


NECC NATIONAL EGG CO-ORDINATION COMMITTEE | Vencobb CHICKEN

Suggested Today's Eggs & Broiler Chicken Hyderabad Zone Rates

| 12 Eggs Retail Rate | Ex Farm Live Bird kg | Dressed with Skin kg |
| --- | --- | --- |
| ₹ 56 | 112 | 194 |
| | Retail Live Bird kg | Skin Less kg |
| | 134 | 221 |

Conditions Apply.

Issued in the interest of consumers


# కాంగ్రెస్‌కు షాక్

## విపక్ష కూటమిలో ముసలం.. బెంగాల్ బరిలో ఒంటరిగా దీదీ



పార్లమెంట్ ఎన్నికలు సమీపిస్తున్న కొద్దీ విపక్ష 'ఇండియా' కూటమికి షాకులు మాత్రం తగ్గట్లేదు. బెంగాల్‌లో కాంగ్రెస్‌కు ఒక్క ఎంపీ సీటూ కేటాయించనని ప్రకటించిన టీఎంసీ అధినేత్రి మమత.. అన్నట్టే చేసిచూపించారు. రాష్ట్రంలోని మొత్తం 42 లోక్‌సభ స్థానాలకు తమ పార్టీ తరఫున అభ్యర్థులను ఆమె ప్రకటించడంతో.. అవాక్కవడం కాంగ్రెస్ వంతైంది. తృణమూల్ తరఫున ఎన్నికల బరిలో దిగుతున్న వారిలో యూసుఫ్ పఠాన్ లాంటి క్రికెటర్లు, రచన లాంటి సినీతారలు ఉన్నారు. › 7

42 సీట్లకు తృణమూల్ అభ్యర్థులు

బరిలో దిగిన క్రికెటర్లు, సినీతారలు

రాష్ట్రాల వారీగా కూటమి ముక్కలు

మొన్న నితీశ్, నేడు మమత ఝలక్

మహారాష్ట్ర, కేరళలోనూ అదే తీరు

### కాంగ్రెస్ గెలుపు కష్టమే

రాహుల్‌ను తిట్టినోళ్లకు టికెట్లా?

ఎన్నికల ముందు మోదీ సభకు రేవంత్ వెళ్లడం తప్పుకాదా?

కాంగ్రెస్ నేత బక్క జడ్సన్ › 3



## బీఆర్‌ఎస్‌తో కలిసి ఎన్నికల్లో పోటీ

పొత్తుకు మాయావతి అనుమతినిచ్చారు

సీట్ల పంపిణీపై త్వరలోనే ప్రకటన

బీఎస్పీ నేత ఆర్‌ఎస్ ప్రవీణ్‌కుమార్

హైదరాబాద్, మార్చి 10 (నమస్తే తెలంగాణ): రానున్న పార్లమెంటు ఎన్నికల్లో బీఆర్‌ఎస్, బీఎస్పీ కలిసి పోటీచేస్తాయని బహుజన్ సమాజ్ పార్టీ (బీఎస్పీ) రాష్ట్ర అధ్యక్షుడు ఆర్‌ఎస్ ప్రవీణ్‌కుమార్ ఆదివారం 'ఎక్స్' వేదికగా ప్రకటించారు. బీఆర్‌ఎస్ పార్టీ జాతీయస్థాయిలో ఎన్డీయే, ఇండియా కూటమిలో లేనందువల్ల ఆ పార్టీతో కలిసి ముందుకు వెళ్లేందుకు పార్టీ అధినేత్రి మాయావతి అనుమతిచ్చారని తెలిపారు. బీఆర్‌ఎస్, బీఎస్పీ కూటమి పోటీచేసే స్థానాలపై త్వరలోనే సంయుక్త ప్రకటన ఉంటుందని వివరించారు. బీఆర్‌ఎస్ అధినేత కేసీఆర్ సమక్షంలో జరిగే తదుపరి చర్చలకు పార్టీ అధినేత్రి మాయావతి › 2వ పేజీలో



పెద్దఅడిశర్లపల్లి మండలం పెద్దగట్టు శివారులో తక్కువ ఎత్తులో చక్కర్లు కొడుతున్న హెలికాప్టర్

# మళ్లీ యురేనియం లొల్లి!

## నల్లమలలో రెండ్రోజులుగా చక్కర్లు కొడుతున్న హెలికాప్టర్

నిక్షేపాల కోసం సర్వే చేస్తున్నట్టు స్థానికుల అనుమానం

పెద్దఅడిశర్లపల్లి, మార్చి 10: పదేండ్లుగా ప్రశాంతంగా ఉన్న నల్లమల అటవీ ప్రాంతంలో మళ్లీ యురేనియం అలజడి మొదలైంది. నల్లగొండ జిల్లా పెద్దఅడిశర్లపల్లి మండలం కృష్ణా పరీవాహక ప్రాంతం పెద్దగట్టు శివారులోని శివార్ల పెంట వద్ద ఓ హెలికాప్టర్ రెండ్రోజులుగా చక్కర్లు కొడుతున్నది. చిన్న యంత్రాన్ని ఏర్పాటు చేసి తక్కువ ఎత్తులో భూమిపైకి వదులుతూ తిరుగుతున్నది. దాంతో స్థానికులు యురేనియం కోసమే సర్వే చేస్తున్నారని భావిస్తూ ఆందోళనకు గురవుతున్నారు. నాగార్జునసాగర్ రైట్ బ్యాంక్ వద్ద హెలిప్యాడ్ ఏర్పాటు చేసుకుని అక్కడి నుంచి సాగర్ వెనుక జలాల మీదుగా పెద్దగట్టు, నంభాపురం ప్రాంతాల్లో సర్వే చేపడుతున్నట్టు స్థానికులు భావిస్తున్నారు. 25 ఏండ్ల క్రితమే యురేనియం నిక్షేపాలను › 2వ పేజీలో